# బీఆర్ఎస్‌తోనే నిరంతర అభివృద్ధి

• ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి • నల్లగొండ 6,7,25వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం

నల్లగొండ, అక్టోబర్ 20: నిరంతర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు. పట్టణంలోని 6,7,25వ వార్డుల్లో శుక్రవారం ఆయనన ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన దగ్గర నుంచి నిత్యం మీ వెంటే ఉండి మీ సమస్యలు పరిష్కరిస్తున్నానని తెలిపారు. గత ఎన్నికల్లో మార్పు కోసం తనకు అవకాశం ఇవ్వాలని కోరగా ప్రజలు ఇచ్చిన అవకాశంతో నల్లగొండను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అవి పూర్తి స్థాయిలో అమలు కావాలంటే రాష్ట్రంలో సీఎం కేసీఆరే రావాలని అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పెట్టినట్లుగా ఈ సారి అధికారంలోకి రాగానే మార్చి నుంచి ఆసరా పింఛన్‌తో పాటు తెల్లకార్డు కలిగిన వారికి ఉచిత బీమా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పథకాలకు సంబంధించిన కరపత్రాలను చూపుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మారగోని భవానీ గణేశ్, కందుకూరి ప్రవీణ్, మాతంగి అమర్‌పాల్గొన్నారు.



నల్లగొండ 7వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

# మొదటి విడుత ర్యాండమైజేషన్ పూర్తి



కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌ను కలిసిన ఏఎస్‌ఓలు

నల్లగొండ, అక్టోబర్ 20: సాధారణ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం అన్ని పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సమక్షంలో ర్యాండమైజేషన్ (పూర్తి ఆన్‌లైన్ విధానం ద్వారా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల కేటాయింపు) పూర్తయినట్లు కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆరు నియోజక వర్గాలకు సంబంధించి ర్యాండమైజేషన్ పూర్తయినందున ఆయా నియోజక వర్గాలకు శనివారం ఉదయం స్ట్రాంగ్ రూమ్‌లకు పంపించి పోలీస్ భద్రతా మధ్య ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయనున్నట్లు టోల్ ఫ్రీ నంబర్ మాత్రం 1950 ఉన్నందున ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఆ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రతినిదులతో పాటు అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, శ్రీనివాస్, ఆర్డీఓ రవి, చెన్నయ్య, దామోదర్ రావు, ఎన్నికల డీటీ విజయ్ పాల్గొన్నారు.

## డీఆర్‌సీ సెంటర్ పరిశీలన

నల్లగొండ : ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా నల్లగొండ నియోజక వర్గానికి సంబంధించి ఎన్‌జీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న డీఆర్‌సీ సెంటర్‌ను ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం కమిషనింగ్‌కు ప్రత్యేక గది, సీసీ కెమరాలు ఏర్పాటుతో పాటు ఇతర భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రవి, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ముగిసిన సెంట్రల్ ఏఎస్‌ఓల పర్యటన

కేంద్ర సెక్రటేరియట్ సర్వీస్–2022 బ్యాచ్ సహాయ సెక్షన్‌కు చెందిన 25 మంది అధికారులు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ఫౌండేషన్ కోర్సులో శిక్షణలో భాగంగా జిల్లాలో ఈ నెల 16 నుంచి ఆయా ప్రాంతాల్లో చేపట్టిన పర్యటన శుక్రవారంతో ముగిసింది. దాంతో వారు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌ను కలిశారు. తెలంగాణ నైసర్గిక స్వరూపం, విస్తీర్ణం, జిల్లాలో పండించే పంటలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై వీరు ఈ ఐదు రోజుల పాటు అధ్యయనం చేశారు. జిల్లాలోని నల్లగొండ మండలం అన్నెపర్తి, మిర్యాలగూడ మండలం శ్రీనివాసానగర్, దామరచర్ల మండలం వాడపల్లి, చిట్యాల మండలం ఉరుమడ్ల, మునుగోడు మండలం పలివెల గ్రామాల్లో పర్యటించి ఆయా అంశాలను తెలుసుకున్నారు. సమావేశంలో మేనేజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

• అదనపు కలెక్టర్ శ్రీనివాస్

తిప్పర్తి, అక్టోబర్ 20 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని తిప్పర్తి, రాయినిగూడెంలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యంలో తాలు ,చెత్త లేకుండా ధాన్యం తెచ్చుకోవాలని, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, డీసీఓ కిరణ్ కుమార్, డీఎం నాగేశ్వర్‌రావు, ఏపీడీ సరస్వతి, డీటీ సీఎస్ లింగస్వామి, ఇన్‌చార్జి సీఈఓ అవినాష్ రెడ్డి, ఆర్ఐ నరహరి, ఏపీఎం శ్రీదేవి, సంఘబంధం అధ్యక్షురాలు జయమ్మ పాల్గొన్నారు.



తిప్పర్తి :ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నల్లగొండ రూరల్ : తొరగల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి

## మౌలిక సదుపాయాలు కల్పించాలి :ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ రూరల్: ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించాలని నల్లగొండ ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం సైదులు సూచించారు. మండలంలోని తొరగల్ ,మేళ్లదుప్పలపల్లి, నర్సింగ్‌భట్ల, అప్పాజీపేట గ్రామాల్లో శుక్రవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. పెద్ద సూరారంలో ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని వీఓఏ అధ్యక్షురాలు సమత ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీలు మల్లీశ్వరి, నర్సింహ, వీఓఏలు ముసుకు వాసు, విజయ, యాదమ్మ, మరియమ్మ, రైతులు కోట్ల వెంకట్‌రెడ్డి, రాములు, ముసుకు నాగయ్య, ముసుకు రమేశ్ పాల్గొన్నారు.

## కనగల్‌లో..

నల్లగొండ సిటీ : కనగల్ మండలం దర్వేశిపురం,చర్లగౌరారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసీల్దార్ జ్యోతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు అంజయ్య, విజయకుమారి, వసంత పాల్గొన్నారు.



కనగల్ మండలం చర్లగౌరారంలో కేంద్రాన్ని ప్రారంభించిన తాసీల్దార్ జ్యోతి

# 25 నుంచి కబడ్డీ పోటీలు

చిలుకూరు, అక్టోబర్ 20 : దసరా పండుగ సందర్భంగా న్యూ నెమ్మాది గురవయ్య మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని బేతవోలు గ్రామంలో ఈ నెల 25నుంచి 28 వరకు ఆల్ ఇండియా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు నెమ్మాది నాగరాజు శుక్రవారం తెలిపారు. కబడ్డీ పోటీల్లో భాగంగా మొదటి బహుమతి లక్ష రూపాయలతో పాటు షీల్డ్ , రెండో బహుమతి 70,016, మూడో బహుమతి 50,016, నాల్గో బహుమతి 40,016, ఐదో బహుమతి 30,016, ఆరో బహుమతి 25,016 బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.


## పత్రిక ప్రకటన

ఇందుమూలముగా నా యొక్క క్లయింట్ అయిన శ్రీ కేసంనేని అరుణ కుమారి, భర్త: శ్రీధర్, నివాసం: ఇంటి నెం.2-6, రేవేంద్రపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత నివాసం: మణుగూరు, మణుగూరు మండలం, ఖమ్మం జిల్లా వారి సూచనలు మేరకు సమస్త ప్రజానీకముకు తెలియజేయునది ఏమనగా,
నా యొక్క క్లయింటుకు ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం జిల్లా, బల్లేపల్లి గ్రామ పంచాయతీ బల్లేపల్లి గ్రామ సర్వే నెం.59/అ మిం.లె. ప్లాటు నెం.54, దఖలా చ.గ.222-22లు ఖాళీ స్థలం ఆమే పేరుతో ఖమ్మం రిజిస్ట్రారు కార్యాలయం నందు రిజిస్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు నెం.10460/1998 ద్వారా ఆయనకు సక్రమించియున్నది నా యొక్క క్లయిటు తన పనుల నిమిత్తం తేది:19-10-2023న సుమారు ఉదయం 09 గంటల సమయంలో నల్లగొండకు వెళ్ళినారు. అక్కడ నాగార్జున కాలనీ ఏరియాలో ఆటోలో ప్రయాణించు సమయంలో పైన ఉదహరించిన ఆస్థికి సంబంధించిన (ఒరిజినల్) విక్రయ దస్తావేజు నెం.10460/1998 పోగొట్టుకొనియున్నారు. అట్టి దస్తావేజును నా యొక్క క్లయింట్ అయిన శ్రీ కేసంనేని అరుణ కుమారి గారు ఏదేని బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకు గాని, వ్యక్తులకుగాని, ఏ విధమైన తాకట్టుగాని, కుదవ పెట్టుట గాని చేసియుండలేదు.
ఇట్టి దస్తావేజు ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించియున్న పక్షంలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత ఆధార ప్రతులతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేది నుండి (7) రోజులలో తెలుపుకొనగలరు. దారిమాల వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింటును ఏ విదంగా కూడా బాద్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా.

సం: షేక్ కరీముల్లా, అడ్వకేట్
సాయి అపార్ట్‌మెంట్ ఎదురుగా, భవాని నగర్,
కోదాడ టౌన్, సూర్యాపేట జిల్లా,
సెల్.9705178603


# దళితులను విస్మరిస్తున్న కోమటిరెడ్డికి గుణపాఠం చెప్పాలి

కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు

నీలగిరి, అక్టోబర్ 20: 25 యేండ్లుగా నల్లగొండ నియోజకవర్గంలో దళితులను రాజకీయంగా అణగదొక్కుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గంలో కౌన్సిలర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ లాంటి పదవులకు ఎస్సీ రిజర్వు అయితే ఒక్కసారి మాత్రమే అవకాశం ఇచ్చి మరోసారి ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. 37 వేల ఓట్లున్న దళితులను ఏనాడు కూడా దగ్గరకు తియలేదని, తన స్వార్థానికి వాడుకుని వదిలేశాడని విమర్శించారు. ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా, ఎంపీగా చేసి సీఎం రేసులో ఉన్నానని చెప్పుకునే కోమటిరెడ్డి దళితుల కోసం ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు చింతమళ్ల వెంకటయ్య, తరి ధర్మయ్య, పెరిక జీవన్‌కుమార్, చింత యల్లయ్య, పులెంల సందీప్, జానయ్య, రాంబాబు, మహేశ్, ఆంజనేయులు, రమేశ్, వంశీకృష్ణ, జగదీశ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

# సరస్వతి దేవిగా దుర్గామాత

రామగిరి, అక్టోబర్ 20 : దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత సరస్వతి దేవీగా అలంకరణ చేసి భక్తులకు దర్శనమించారు. నల్లగొండలోని తులసీనగర్ భక్తాంజనేయస్వామి ఆలయంలో సాముహిక అక్షరాభ్యాసాలు చేయించారు. వేడుకల్లో ఆలయ అర్చకులు చంద్రశేఖరాశాస్త్రి, శివప్రసాద్ శర్మ, హరీశ్‌శర్మ, హనుమాంతాచార్యులు, సిబ్బంది జి.శేఖర్, గోదాదేవి భక్తులు పాల్గొన్నారు.

## తిప్పర్తిలో జడ్పీటీసీ పాశం రాంరెడ్డి పూజలు

తిప్పర్తి : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అంద జేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రొట్టెల రమేశ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ ముత్తినేని శ్యాంసుందర్, మాజీ సర్పంచ్ జాకటి మోష , నాయకులు ఉయ్యాల నాగరాజు, నలపరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.



తిప్పర్తిలో జడ్పీటీసీ పాశం రాంరెడ్డిని సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ అయిన కృష్ణాసింగ్ రాథోడ్ తండ్రి నకుల్‌సింగ్ రాథోడ్ నివాసము ఇంటి నెం.5-8-6/2, రవీంద్రనగర్, నల్లగొండ గల వారికి నల్లగొండ పట్టణం & జిల్లా, చర్లపల్లిలో గల ఇంటి ప్లాటు నెం.34, సర్వే నెం.470, విస్తీర్ణము 260 చ.గజములు=217 చ.మీటర్లు గల ఇంటి ప్లాటును డాక్యుమెంట్ నెం.11099/2021, తేది:15-04-2021 ద్వారా తంగిర్ల రామకృష్ణారెడ్డి తండ్రి నర్సిరెడ్డి గారి వద్ద ఖరీదు చేసియున్నాడు. నా క్లయింట్ రవీంద్రనగర్ నుండి అయ్యప్ప గుడి వైపు బైక్‌పై వస్తున్న క్రమంలో పైన తెలుపబడిన ఆస్తి యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.1254/2008, తేది:01-02-2008 పోయినవి. ఇట్టి విషయమై నా క్లయింటు నల్లగొండ టు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కంప్లేంట్ ఇచ్చినారు. ఎవరికైన పై ఓరిజినల్ విక్రయ దస్తావేజు దొరికినచో నా క్లయింటుకు తిరిగి ఇవ్వగలరు. ఈ క్రింద తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

ఇట్లు: వనమా శ్యాంప్రసాద్, న్యాయవాది
ఇంటి నెం.6-2-1595/22,
ప్లాట్ నెం.305, 3 ఫ్లోర్
గీతాంజలి అపార్ట్‌మెంట్స్
వి.టి. రోడ్డు, రామగిరి, నల్లగొండ
సెల్ నెం.9247253466